www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609
సోమవారం
# వెలుతురు
రంగారెడ్డి। 01, ఏప్రిల్ 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 312, పేజీలు: 12, వెల: రూ.5/-

## హైదరాబాద్‌ను అన్ని విధాలా
# అభివృద్ధి చేశాం

**తెలంగాణలో అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తాం**

**కేంద్రంలో మూడోసారి మోదీ ప్రధాని ఖాయం**

**సికింద్రాబాద్ పర్యటనలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, (వెలుతురు): రానున్న ఎన్నికల్లో మోదీ ప్రధాని కావటం ఖాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 13న తెలంగాణలో నాలుగో దశలో ఎన్నికలు జరుగుతాయి...మోదీకి ఓటు వేయాలని దేశ మంతా నిర్ణయించుకుంది...తెలంగాణలో అత్యధిక పార్లమెంటు స్థానాలు గెలుచుకుంటామన్నారు. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామికవేత్తలు ధర్నాలు చేసేవా రు. 6 గంటల కంటే ఎక్కువగా కరెంట్ వాడితే పరిశ్రమలు మూసివేస్తామని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. నరేంద్ర మోదీ గారి వచ్చిన తర్వాత విద్యుత్ కోతలు మిగతా.. 2లో



# కాంగ్రెస్ అసమర్థతరోనే కరువు

**వంద రోజుల్లో 200 మంది రైతుల ఆత్మహత్యలు**

**రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి**

**ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలి**

**లేదంటే ప్రభుత్వాన్ని వెంటాడుతాం.. వేటాడుతాం**

**సొల్లు పురాణాలు చెప్పి అధికారంలోకి వచ్చారు**

**ఒకరిద్దరిని పార్టీలో చేర్చుకొని చిల్లర రాజకీయాలు**

**గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే పనులు చేస్తున్నారు**

**ఎందరితోనో పోరాడాం.. ఎందరినో పాతరేశాం**

**పోలీసులు పరిమితుల్లో ఉండడం మంచిది: కేసీఆర్**

**జనగామ, సూర్యాపేట జిల్లాల్లో మాజీ సీఎం పర్యటన**

**ఎండిన పంట పొలాల పరిశీలన.. రైతులకు ఓదార్పు**

**కేసీఆర్ బస్సును తనిఖీ చేసిన పోలీసులు**

నల్లగొండ/జనగామ/హైదరాబాద్, (వెలుతురు): రాష్ట్రంలో ప్రస్తుత కరువు.. దానికదే వచ్చింది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, తెలివితక్కువతనం వల్ల వచ్చిందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే కనీసం పరామర్శించి ఆదుకునే ఆలోచన ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేకుండా పోయిందని, సీఎంకు ఢిల్లీకి తిరగ డానికే సరిపోతోందని విమర్శించారు. ఎవరో ఒకరిద్దరిని పార్టీలో చేర్చుకొని చిల్లర రాజకీయాలు చేయడం కాదని, రైతుల బాధలపై ప్రభుత్వం స్పందించాలని హితవు పలికారు. ప్రజల సమస్యల్ని వదిలేసి అడ్డగోలు మాటలు, గత ప్రభుత్వాన్ని బదనాం చేసే చిల్లర పనులు చేస్తున్నారని ఆరోపించారు. తాము ఎందరితోనో పోరాడామని, ఎందరినో పాతరేశామని, గద్దెనెక్కి పదేళ్లు పాలించామని చెప్పారు. ప్రజలు తమకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని, వారి తరఫున పోరాడుతామని అన్నారు. సమస్యలు పరిష్కరించేవరకు ఈ ప్రభుత్వాన్ని వదిలేదని లేదని, వెంటాడి వేటాడుతామని హెచ్చరించారు. ఆదివారం ఆయన జనగామ జిల్లాలోని పాలకుర్తి, సూర్యాపేట జిల్లాలోని తుంగుతుర్తి నియోజకవర్గాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం సూర్యాపేటలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వ వంద రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి, గోస పడుతున్నారని తెలిపారు. రైతులు కష్టాల్లో ఉంటే కనీసం పరామర్శించి ఆదుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. తక్షణమే కరువుపై స్పందించాలని, పంటలు ఎండిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**రాష్ట్రంలో ఈ దుస్థితి ఎందుకొచ్చింది?**

గత పదేళ్లలో ఎనిమిదేళ్లపాటు తాము వ్యవసాయాన్ని స్థిరీకరించామని కేసీఆర్ తెలిపారు. రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించామని, రైతులకు అవసరమైన సందర్భంలో మిగతా.. 2లో

## రైతు కోసం జంగ్ సైరన్
# మోగించిన "బండి"

- ఎల్లుండి కరీంనగర్‌లో 'రైతు దీక్ష'కు సిద్ధమైన సంజయ్
- రూ.2 లక్షల రుణమాఫీ, పంట నష్టపరిహారం, రూ.500 బోనస్ డిమాండ్ల పరిష్కారమే లక్ష్యం..
- నేడు కరీంనగర్ ఎంపీ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో వినతి పత్రం అందజేత
- వడ్ల కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో రైతులతో కలిసి ఆందోళనలు చేపట్టాలని నిర్ణయం
- వడ్ల కల్లాలవద్ద రైతులతో కలిసి రాత్రి బస చేసేందుకు సిద్ధమైన సంజయ్
- రాజకీయాలను పక్కనపెట్టి రాజకీయ పార్టీలన్నీ కలిసి రావాలని బండి సంజయ్ పిలుపు
- రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యమ సంఘాలన్నీ దీక్షకు మద్దతివ్వాలని కోరిన సంజయ్
- గతంలో కేసీఆర్ సర్కార్, నేడు కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకు సిద్ధమైన బండి



కరీంనగర్ వెలుతురు మార్చి 31: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రైతుల కోసం మరోమారు జంగ్ సైరన్ మోగించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయినా ఇప్పటి వరకు రైతులకు పరిహారం అందించకపోవడం, ప్రభుత్వ వైఫల్యంవల్ల సాగు నీరందక పంటలు ఎండిపోతున్నా పట్టించుకోకపోవడం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం, ఎన్నికల్లో రైతులకిచ్చిన ఏ ఒక్క హామీలని ఇప్పటి వరకు అమలు చేయని నేపథ్యంలో 'రైతు దీక్ష' పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా నేడు (సోమవారం) కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో అధికారులకు వినతి పత్రాలు అందజేయనున్నారు. ఎల్లుండి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కేంద్రం వద్ద 'రైతు దీక్ష' చేయనున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ దీక్షలో బండి సంజయ్ కుమార్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొంటారు.

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీల అమలుతోపాటు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందజేయాలని, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లతో 'బండి' ఉద్యమ సైరన్ ను మోగించారు. దీంతోపాటు ఏప్రిల్ తొలి వారం నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేయించడంతోపాటు తాలు, తేమ పేరుతో వడ్ల తరుగు లేకుండా రైతుల నుండి పూర్తిస్థాయిలో వడ్లు కొనుగోలు చేయించడమే లక్ష్యంగా బండి సంజయ్ కుమార్ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

వడ్ల కల్లాల వద్ద రైతులు పడుతున్న బాధలను, తాలు, తేమ, తరుగు పేరుతో రైతులు ఏ విధంగా నష్టపోతున్నారనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసేందుకు అవసరమైతే వడ్ల కల్లాల దగ్గర బండి సంజయ్ బస చేయాలని యోచిస్తున్నారు. దీంతో పాటు వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు సిద్ధమయ్యారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రైతుల పక్షాన ఎల్లుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే 'దీక్ష'కు అన్ని వర్గాలు మద్దతివ్వాలని కోరారు. రాష్టానికి అన్నం పెట్టే రైతులు తీవ్రమైన కష్టాల్లో



ఉన్నారని వారికి అండగా ఉండాలని విజప్తి చేశారు. ఈ విషయంలో రాజకీయాలను, సొంత ప్రయోజనాలను పక్కన పెట్టి ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ముఖ్యంగా రైతు సంఘాలు, ప్రజా సంఘాలతోపాటు రైతు క్షేమం కాంక్షించే ప్రతి ఒక్కరూ తన దీక్షకు సంఘీభావం తెలపాలని కోరారు. రైతులతోపాటు మహిళలు, వృద్దులు, విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు కోసం సైతం అతి త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఈ మేరకు 2, 3 రోజుల్లో యాక్షన్ ప్లాన్ ను రూపొందించి వెల్లడిస్తామని పేర్కొన్నారు.

**రైతుల పక్షాన బీజేపీ ప్రధాన డిమాండ్లు ఇవే..**

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.

తక్షణమే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలి. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలి.

తాలు, తేమ, తరుగుతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలి.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి.

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలి. సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలి. కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలి.





## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని
# భారీ మెజారిటీతో గెలిపించాలి

**టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఎల్బీనగర్, వెలుతురు మార్చి 31: వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ ప్రజల ఆధార అభిమానాలు చురగొన్నదని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ గారి ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో జరిగినది.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రామ్ రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో తుక్కుగూడలో నిర్వహించిన సోనియా గాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి మోడల్ దేశమంతటికి ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన నీతి నియమాలతో ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి లో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమన్వయం లోపాలు లేకుండా కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ద్వారా పార్లమెంట్ పరిధిలో ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమగ్ర అభివృద్ధి జరుతుందన్నారు. మూసీని ప్రక్షాళన, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ను సుసంపన్న రాష్ట్రం గా తీర్చదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

మధుయాస్కి గారు మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలన.. వంద రోజుల ప్రజాపాలన తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళు తుందన్నారు. ఎల్. బి. నగర్ నియోజకవర్గం లో ప్రజా సమస్య లను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన ఆస్తులు, చేసిన కబ్జాలను కాపాడుకోవటం కోసం మళ్ళీ కాంగ్రెస్ లోకి రావాలని ప్రయత్నిస్తున్నాడని, ఆయన్ను కాంగ్రెస్ లోకి రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. మల్కాజిగిరి లో ఎంపీగా గెలిపించి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యం తో రేవంత్ రెడ్డి సీఎం వరకు ఎదిగారని పేర్కొన్నారు. కార్యకర్తలు అంతా పట్టుదలతో పని చేసి పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు.

అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని ప్రజా సమస్య లు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా వరద నీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి

**కూతురు కావ్యతో కలిసి హస్తం గూటికి**

హైదరాబాద్, (వెలుతురు): బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. తన కుమార్తె కావ్యతో కలిసి కాంగ్రెసలో చేరారు. హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ.. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీఎం రేవంత్‌తో కడియం శ్రీహరి కొద్దిసేపు చర్చలు జరిపారు. వరంగల్ ఎంపీగా శ్రీహరి బరిలోకి దిగితే బాగుంటుందని సీఎం సూచించగా.. తన కుమార్తె కావ్యకే టికెట్ ఇవ్వాలని, గెలిపించుకుని వస్తానని కడియం శ్రీహరి స్పష్టం చేసినట్లు తెలిసింది. దీనికి సానుకూలంగా సీఎం రేవంత్ స్పందించినట్లు సమాచారం. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా సోమవారం ప్రకటించే అవకాశం ఉండగా.. ఇందులోనే కావ్య పేరు ఖరారు చేస్తారని తెలిసింది. అయితే, కడియం శ్రీహరిని పార్టీలో చేర్చుకోవడాన్ని వరంగల్ జిల్లాకు చెందిన ఓ మంత్రితోపాటు పలువురు ఎమ్మెల్యేలు తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలిసింది. అయినప్పటికీ.. అనూహ్య పరిణామాల మధ్య కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ లోక్‌సభ



పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలతో సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. శ్రీహరికి సహకరించాలని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు ఐక్యతగా పనిచేయాలని సూచించారు. పార్టీ విస్తృత మిగతా.. 2లో

## తెలంగాణను భ్రష్టు పట్టించి...
# ఏ మొఖం పెట్టుకుని వస్తున్నారు?

**వ్యవస్థలను కుప్పకూల్చి అవినీతిమయం చేశారు**

**సాగునీటి ప్రాజక్టుల పేరుతో దండుకుని దివాళా తీయించారు**

**కంపెనీల నుంచి కమీషన్లు నొక్కారు**

**ప్రతి పథకంలో గోల్‌మాల్, దోపిడీ రాజ్యం**

**అన్నింటా మీ కుటుంబమే బాగుపడిరది**

**రైతుల నోట్లో మట్టిగొట్టి పరామర్శకు వెళుతున్నారా?**

**తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్కరిన్కెనా ఆదుకున్నారా?**

**కేసీఆర్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫైర్**

హైదరాబాద్, (వెలుతురు): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీరుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘాటుగా స్పందిం చారు. తెలంగాణను భ్రష్టు పట్టించి ఏ మొఖం పెట్టుకుని సిగ్గు లేకుండా జనంలోకి వస్తు న్నారని ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ హయాంలో వైఫల్యాలు, అవినీతిపై ప్రశ్నిస్తూ తూర్పారబట్టారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థి తులను ప్రభుత్వ వైఫల్యంగా చూపాలని ప్రయత్నించే నీచమైన ప్రవృత్తి ఉన్న ప్రతిపక్ష నాయకులు సిగ్గుపడాలని హితవుపలికారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది డిసెం బర్ 7, 2023... అంటే వర్షాకాలం అయిపోయిన తరువాత... అప్పటికే నాగార్జున సాగర్‌లో నీళు లేని కారణంగా మొదటి పంటకే నీళ్ళివని మీరు, రెండో పంటకు నీళ్ళివాలని హేతుబద్ధత లేని డిమాండ్లు చేయడం మీ దుర్బుద్ధికి తార్కాణం కాదా? అని ప్రశ్నించారు. ఆ పాపాన్ని ఈ 100 రోజుల ప్రభుత్వంపై రుద్దాలనుకునే మీ నీచమైన బుద్ధిని ఇంకేమనుకోవాలి? అంటూ ప్రశ్నలు సంధించారు. అనుమతులు లేకుండా అధికారులు చెబుతున్నా వినకుండా పక్క రాష్ట్రాలు నీటిని తరలిస్తున్నా కళ్లు మూసుకొని రిజర్వాయర్లు ఖాళీ చేసిన ప్రబుద్ధులు మీరు కారా? నీటి నిర్వహణ మీద కనీస దృష్టి పెట్టకుండా, మంచినీటి కోసం పక్క రాష్ట్రాలని అభ్యర్థించాల్సిన అధోగతికి ఈ రాష్ట్రానికి తీసుకువచ్చింది మీరు కాదా? మిగతా.. 2లో



## హిమాయత్ నగర్‌లోని జనార్దన్ బాగ్ నూతన కమిటీ ఎన్నిక

**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** హిమాయత్ నగర్ జనార్దన్ బాగ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కార్పొరేటర్ సన్మానించి కాలనీ కి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారు గుర్తు చేశారు. బస్తీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని బస్సివాసులు కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరుకొన్నారు. బస్తీలలో ఉన్నటువంటి అనేక సమస్యలు సీసీ కెమెరాలు, వీధిలైట్లు, డ్రైనేజీ, ఆట స్థలం, మొదలైనవి ఏవి కావాలన్నా తమ దృష్టికి తీసుకు రావాలని వారు పేర్కొన్నారు.అధ్యక్షుడిగా శ్రీకాంత్, జిల్లా సెక్రెటరీ ఆనంద్, ఉపాధ్యక్షుడిగా కిరణ్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## లబ్ధి సంపర్క్ అభినయ్ కార్యక్రమం

**వెలుతురు న్యూస్ యాదాద్రి జిల్లా రామన్నపేట:** పట్టణంలోని 30 31వ బూతుల్లో కేంద్ర ప్రభుత్వం లబ్ధి సంపర్క అభినవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



నకరికంటి మొగులయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య, దావునూరు వెంకటేష్, ముగ్గ నరసింహ, పెండం శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## లెక్చరర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కమిటీ ఎన్నిక: అధ్యక్షునిగా బి.రాజీ రెడ్డి

**వెలుతురు బోడుప్పల్ మార్చి 31:** లెక్చరర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా బి. రాజిరెడ్డి ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం బి.రాజీ రెడ్డి, ఎం.సుఖఃదేవ్ నాయక్ లు పోటీ పడ్డారు. కాలనీ సభ్యుల్లో మొత్తం 88 ఓట్లు పోల్ అవగా



ఇందులో బి.రాజిరెడ్డికి 56 ఓట్లు, ఎం.సుఖ్ దేవ్ నాయక్ కు 31 ఓట్లు పోలయ్యాయి. బి.రాజిరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఇదే ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపాధ్యక్షులుగా బి.రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఎ.నరేందర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ రహీం, కోశాధికారిగా ఐల రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని 4వ వార్డు కార్పొరేటర్ కొత్త ప్రవంతి కిశోర్ గౌడ్, కాలనీ సభ్యులు అభినందించారు.

## మీడియా ప్రశ్నలకు సంజయ్ సమాధానాలు...

**వెలుతురు కరీంనగర్ మార్చి 31:**



**వెలుతురు రిపోర్టర్:** కల్లాల వద్దా బీజేపీ ఏమైనా కార్యక్రమాలు చేపట్టబోతుందా?

**సంజయ్:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని శాంతియుత వాతావరణంలో ఆందోళన చేయాలని నిర్ణయించినం.

**వెలుతురు రిపోర్టర్:** చాలా మంది కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు! దీనిపై మీ సమాధానం ?

**సంజయ్:** రాజకీయ పార్టీలో జంప్ జిలానీలు చాలామంది ఉంటారు ! నాయకుల పట్ల అప్రముత్తంగా ఉండాలి. ఇలాంటివి చోటు చేసుకోకుండా ఉండాలంటే యువత రాజకీయాల్లోకి రావాలి.మార్పు రావాలి. ప్రజల ముందు అవకాశ రాజకీయ నేతల బండారం బయటపెట్టాలి.

**పటాన్ చెరు వెలుతురు మార్చి 31:** ఇస్నాపూర్ జయ బాలాజీ గార్డెన్స్‌లో చిట్కుల్ కాంగ్రెస్ కార్యకర్త లక్ష్మణ్ గౌడ్ కూతురి వస్త్రాలంకరణ మరియు కుమారుడి ధోతి ఫంక్షన్ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్



# కేసీఆర్ నోటి నుంచి వచ్చే ప్రతి మాట అబద్ధమే...

**- ఇందిరాశోభన్**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** అడ్డగోలు అప్పులు, అసమర్థత, అణిచివేతలతో కూడిన పరిపాలన చేసిన కేసీఆర్, పదేండ్లు అధికారంలో ఉండి ప్రజలను ఒక్కనాడు కూడా కలవలేదు. ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి దింపేస్తే, ఇప్పుడు గడీల నుంచి బయటకొచ్చి దొంగ ఏడుపు ఏడుస్తూ రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయన దొంగ ఏడుపును నమ్మి ప్రజలు మళ్లీ ఆయనకు ఓట్లేస్తారని భ్రమపడుతున్నాడు. తెలంగాణ ప్రజలను తక్కువగా అంచనా వేస్తూ, వారిని మరోసారి మోసపుచ్చేందుకు ప్రయత్నిస్తున్న కేసీఆర్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

తన పాలనలో రైతుల ఆత్మహత్యలే జరగలేదని ఆయన గొప్పలు చెప్పుకుంటున్నాడు. జనవరి 28,2023లో మహారాష్ట్ర నాయకులను ఉద్దేశిస్తూ తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు జీరో అని కేసీఆర్ చెప్పిండు. ఆ రోజే కేసీఆర్ స్టేట్‌మెంట్ తప్పు అని నేను నిరూపించారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల గురించిన ఎన్‌సీఆర్‌బీ రికార్డులను నాడే నేను బయటపెట్టాను. 2014 నుంచి 2022 వరకూ 6912 రైతులు ఆత్మహత్య చేసుకున్నట్టు ఎన్‌సీఆర్‌బీ రికార్డులు ఉన్నాయి. కావాలంటే ఒకసారి ఆయన చెక్ చేసుకోవాలి. రైతులు చనిపోకపోతే రైతు బీమా డబ్బులు ఎందుకు ఇచ్చారు? రైతులు చనిపోలేదంటే ఆ డబ్బులు మీరే నొక్కేశారా? కేసీఆర్ సమాధానం చెప్పాలి.

లక్ష కోట్ల అప్పు చేసి కాళేశ్వరం కడితే, మూడేండ్లు కూడా గడువకముందే ఓ బ్యారేజీ కుంగిపోయింది. ఇంకో బ్యారేజీ కింది నుంచి నీళ్లు లీక్ అయితున్నయి. వాటిల్లో నీళ్లు స్టోర్ చేస్తే మొత్తం బ్యారేజీలు కొట్టుకుపోతాయని సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పింది. మరోవైపు, వానలు లేవు. ఎండలు పెరిగిపోయాయి. దేశమంతటా ఇదే పరిస్థితి ఉన్నది. ఈ పరిస్థితుల్లో పొలాలు ఎండిపోతే, రైతులకు ధైర్యం చెప్పాల్సిందిపోయి రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. ప్రకృతి వైపరీత్యాన్ని, తన తప్పులను రేవంత్



రెడ్డి ప్రభుత్వం మీద వేసి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నాడు. మేడిగడ్డలో నీళ్లు స్టోర్ చేయొచ్చు అని, ఎత్తిపోయొచ్చు అని చెబుతున్న కేసీఆర్.. ఆయన అధికారంలో ఉన్నప్పుడు గేట్లు ఎత్తి బ్యారేజీ నుంచి నీళ్లు అన్ని ఎందుకు వదిలేశాడో? నీళ్లు ఎందుకు ఎత్తిపోయలేదో రైతులకు సమాధానం చెప్పాలి.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి మంచి నీటి పథకాన్ని కేసీఆర్ అధికారంలోకి వచ్చాక నాశనం చేశారు. రూ.5 వేల కోట్లు పెట్టి ఆ ప్రాజెక్ట్ పూర్తయ్యేది. ఇంటింటికీ నీళ్లు అందేవి. కానీ, అలా చేయకుండా రూ.50 వేల కోట్లు పెట్టి మిషన్ భగీరథ స్కీమ్ తీసుకొచ్చారు. మిషన్ భగీరథ ఓ పెద్ద స్కామ్ అని కాగ్ కూడా చెప్పింది. మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగను అని కేసీఆర్ అన్నారు. సిగ్గు, శరం లేకుండా 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లి నీళ్లు ఇవ్వకుండానే ఓట్లు అడిగారు.

కేసీఆర్ నోటి నుంచి వచ్చే ప్రతి మాట అబద్ధమే. ఆయన అబద్ధాలు అయినా మానేయాలి. లేదంటే తన ఇంటి పేరును కల్వకుంట్లకు బదులు అబద్దాల చంద్రశేఖర్ రావు అని అయినా మార్చుకోవాలి.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. 5 ఎకరాల లోపు రైతులందరికీ రైతుభరోసా చెల్లించారు. రుణమాఫీ, బోనస్, తదితర హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేసీఆర్ పదేండ్ల పాలనలో రూ.7లక్షల కోట్ల అప్పు చేశారు. ఇప్పుడు ఒక్కొక్క రూపాయి జాగ్రత్తగా ఖర్చు పెట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ప్రజలు, రైతులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కేసీఆర్ మాయ మాటలను నమ్మితే, ఇంకో 7 లక్షల కోట్ల భారాన్ని మన నెత్తిన పెట్టి రాష్ట్రాన్ని కూడా అమ్మేస్తడు అని ఇందిరాశోభన్ అన్నారు.





## చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి: బొక్క బాల్ రెడ్డి

**రాజేందర్‌నగర్, వెలుతురు మార్చి 31:** బిజెపి చేవెళ్ల పార్లమెంట్, రాజేందర్ నగర్, అసెంబ్లీ మీటింగ్, సమావేశం. ఎస్సీ ప్యాలెస్ ఉప్పరపల్లి, రాజేందర్ నగర్ డివిజన్ లో బిజెపి సమావేశం నిర్వహించడం జరిగింది, ముఖ్యఅతిథులుగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, బొక్క నరసింహారెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు, వచ్చే పార్లమెంటు ఎలక్షన్లలో రాజేందర్ నగర్ అసెంబ్లీ నుంచి అత్యధిక ఓట్లు రావాలని బిజెపి కార్యకర్తలు పోలింగ్ బూతుల వారిగా ఇన్చార్జిలు వేసుకొని పని చేయాలని ప్రతి ఒక్కరూ తమ పోలింగ్ బూతులలో బూతుల్లో బిజెపికి ఓట్లు రావాలని కేంద్ర ప్రభుత్వం సమీక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రధానమంత్రి లబ్ధి దారుల దగ్గరికి వెళ్లి ఫోన్ మిస్డ్ కాల్ ఇప్పించాలని ప్రతి కార్యకర్త పనిచేయాలని విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బొక్క నరసింహారెడ్డి, మల్లారెడ్డి, డాక్టర్ ప్రేమ్ రాజ్, వై శ్రీధర్, అంజన్ కుమార్, మహేందర్, తోకల శ్రీనివాసరెడ్డి, బొక్క బాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంగీత (అత్తాపూర్ కార్పొరేటర్) కొమురయ్య, జె రవి మహా లింగం గౌడ్, పిఎస్ మల్లారెడ్డి, సోల్కర్ రెడ్డి, రాజశేఖర్, బాబు రావు, (రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్) జనార్ధన్, విజయ్, మహేష్ యాదవ్, బిక్షపతి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**మొదటిపేజీ తరువాయి..**

ఇల్లు లేని వారికి కూడా త్వరలో ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబం సేవలు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా అంతా ఉన్నాయన్నారు. పట్నం మహేందర్ రెడ్డి రెండుసార్లు జిల్లా మంత్రిగా పనిచేసే ఎల్బీనగర్ నియోజకవర్గం తన సేవలం దించారనిపేర్కొన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మల్రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు ప్రసంగిం చారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు లింగాల నాగేశ్వరరావు మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు, మధు యాస్కి గౌడ్ సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, సామ రమణా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, ప్రేమ్నాథ్ గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, ఆయా డివిజన్ల అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సదాశివుడు, బుద్ద సత్యనారాయణ, వేణుగోపాల్, సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, మంజుల నాయకులు హాజరయ్యారు.

## కాంగ్రెస్ అసమర్థతతోనే కరువు

**మొదటిపేజీ తరువాయి..**

పెట్టుబడులకు ఉపయోగపడేలా రైతుబంధు అందించామని, 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందించామని, రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు కొనిపించామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక వందరోజుల్లో ఇవన్నీ ఎందుకు మాయమయ్యాయని ప్రశ్నించారు. ఇక్కడ రాజకీయాలు ప్రధానం కాదని, ఉన్నత స్థితికి వెళ్లిన రాష్ట్రంలో మళ్లీ ఈ దుస్థితి ఎందుకు తలెత్తుతోందని ప్రశ్నించారు. మిషన్ భగీరథ కింద తాగునీరెందుకు అందడం లేదని, ట్యాంకర్లు మళ్లీ ఎందుకు రోడ్లమీదకు వచ్చాయని నిలదీశారు. హైదరాబాద్ లో తాము 20 వేల లీటర్ల నీటిని ఉచితంగా అందిస్తే ఈ ప్రభుత్వం మళ్లీ నీటి బిల్లులు వసూలు చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్తు వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తాము రూ.35 వేల కోట్లు ఖర్చుచేశామని, న్యూయార్క్, లండన్‌లలో కరెంటు పోయినా హైదరాబాద్‌లో రెప్పపాటు సమయం కూడా కరెంటు పోని స్థితికి తెచ్చామని అన్నారు. టెక్నోక్రాట్స్‌తోనే విద్యుత్తు వ్యవస్థను నడిపామని, ఈ ప్రభుత్వం వచ్చాక వారి స్థానంలో ఐఏఎసలను నియమించిందని, విద్యుత్ వ్యవస్థను సమర్థంగా నడిపేందుకు మంత్రులకు, ఐఏఎసలకు తీరికలేదని మండిపడ్డారు. రైతుబంధు డబ్బులను 10, 12 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేశామని, ఇప్పుడు ఎకరాల పేరుతో రైతులను ఒత్తిళ్ల గురిచేసి ఎంతకాలం సాగదీస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు అడ్డగోలు సొల్లు పురాణాలతో అధికారంలోకి వచ్చారని కేసీఆర్ ఆరోపించారు. నాలుగో నెల కావస్తోందని, ఇప్పుడు ప్రజల పక్షాన తన గొంతు విప్పుతున్నానని అన్నారు. వ్యవసాయర రంగంపై కనీస సమీక్ష నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. తాము రాజకీయాల కోసం రాలేదని, ఇది రైతుల బాధ అని చెప్పారు. రైతులను ఆదుకొనేంతవరకు మంత్రులను, ఎమ్మెల్యేలను నిలదీస్తామన్నారు. బీఆర్ఎస్ దళాలు ఇప్పటికే గ్రామగ్రామాన తిరుగుతున్నాయని, రైతుల బాధలు తెలుసుకుంటున్నాయని చెప్పారు. చీప్ ట్రిక్కులతో అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, సీపేజీ వాటర్ లీక్ అయ్యేచోట లంగ కథలు అల్లి డ్రామాలు చేస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. గోదావరిలో పిల్లర్ల కింద ఇసుక కొట్టుకుపోతే దానికి చిల్లర కథలు అల్లుతున్నారని, అప్పుడప్పుడు ఇంజనీర్ల తప్పిదాలతో ఇలాంటివి జరుగుతుంటాయని పేర్కొన్నారు. రైతులు అరిగోస పడుతున్నారని తెలిపారు. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారని, డిసెంబరు9 వెళ్లిపోయి ఎన్నిరోజులైందో సీఎంకు గుర్తుందా? అని నిలదీశారు. "రైతులు వారి ఇబ్బందులను మాతో చెప్పవద్దని కాంగ్రెస్ నేతలు బెదిరించారట. సోషల్ మీడియాలో సమస్యలను ప్రస్తావించే యువకులను పోలీసులు బెదిరిస్తున్నారు. పోలీసులు పరిమితుల్లో ఉండడం మంచిది. మా ప్రభుత్వంలో మేం ఇలాగే చేస్తే ఈ ప్రభుత్వం వచ్చేదా?" అని కేసీఆర్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ప్రభుత్వం క్వింటాకు 500బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఈ నెల 2న కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. 6న నియోజకవర్గ కేంద్రాల్లో దీక్ష చేయాలన్నారు.

## హైదరాబాద్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేశాం

మొదటిపేజీ తరువాయి..

లేని భారతం ఆవిష్కృతమైంది. అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోంది...పేదరికం తగ్గుతుందన్నారు. పీవీ మార్గ్‌లోని సంజీవయ్య పార్క్‌లో హుస్సేన్‌సాగర్ అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ ల్కైట్ షోను ప్రారంభించాం... పిల్లలకు తెలిసేలా కోహినూర్ వజ్రం భిన్న సంస్కృతులు, వివిధ ఖండాలను దాటి సాగించిన కథను ఈ షోలో వాటర్ స్క్రీన్‌పై చూపించాం. బేగంపేట రైల్వేస్టేషన్ కూడా అద్భుతంగా తీర్చిదిద్దుతు న్నాం.. బేగంపేట, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లతో పాటు చర్లపల్లి టెర్మినల్‌ను అభివృద్ధి చేస్తున్నా ం... ఇటీవలే మెట్రో సెకండ్ ఫేజ్‌ను ప్రారంభించడం జరిగింది. పాఠశాలలో టాయిలెట్, డిజిటల్ క్లాస్ రూమ్‌ల వంటి మౌళిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. 500 ఏళ్లుగా పెండిరగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కరించినట్లు తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్, రహదారులు, వ్యవసాయ రంగం, స్టార్టప్ కింద యువతను ప్రోత్సహించడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. భారత్ బయోటెక్ వంటి కరోనా తయారీ చేసే సంస్థలను ప్రోత్సహించి ప్రాణాలు కాపాడారని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధం జరిగినప్పుడు రష్యాతో యుద్ధం ఆపించి 25,000 మంది భారతీయ విద్యార్థులను స్వదేశానికి తీసుకొచ్చారు...ఇలా గత పదేళ్లలో అనేక సంస్కరణ లు తీసుకొచ్చామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి

**మొదటిపేజీ తరువాయి..**

ప్రయోజనాల దృష్ట్యా కొన్ని భరించాలని సూచించారు. కడియం కాంగ్రెసలో చేరడం వల్ల ఎవరికీ, ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చినట్లు తెలిసింది. కడియం శ్రీహరిని కాంగ్రెసలో చేర్చుకోవడాన్ని నిరసిస్తూ హనుమకొండ జిల్లా ధర్మసాగర్‌లో జన పోరాట సమితి నాయకుడు భరత్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. మరోవైపు, వరంగల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్‌ను కడియం కావ్యకు ఇవ్వొద్దని, మాదిగలకే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ మాదిగ సామాజిక వర్గ వేదిక ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన చేపట్టారు. కాగా, ఎమ్మార్పీఎస్ నేతలు కడియం ఇంటిని ముట్టడిస్తారన్న సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, కడియం చేరికతో కాంగ్రెసలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య రెండుకు పెరిగింది. మరోవైపు.. మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి కూడా దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెసలో చేరారు.

## తెలంగాణను భ్రష్టు పట్టించి... ఏ మొఖం పెట్టుకుని వస్తున్నారు?

మొదటిపేజీ తరువాయి..

రైతుబంధు పథకాన్ని మే మాసం వరకు ఇచ్చిన ఘనత సొంతం చేసుకున్న ప్రభుత్వం మీది కాదా? కేవలం రైతుబంధు పేరు మీద మిగతా పథకాలన్నీ అనగా విత్తన సబ్సిడీ, ఇన్‌పుట్ సబ్సిడీ, యాంత్రికరణ పథకం, డ్రిప్ స్ప్రింకర్ల మీద సబ్సిడీలన్నీ ఎత్తివేసి చిన్న, సన్నకారు రైతులకు కోలుకోలేని దెబ్బతీసింది మీరు కాదా? గోదావరి వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన రైతులకు 1000 కోట్లు ఇస్తామని చెప్పి 1000 పైసల్కైన ఇచ్చారా? అంటూ ధ్వజమెత్తారు. గత తొమ్మిదేళ్ల పాలనలో ఏనాడ్కైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ఏ ఒక్క రైతున్కైనా ఆదుకున్నారా? కనీసం గత ఎన్నికల ముందు ప్రకటించిన 10 వేలు అయినా నష్టపోయిన రైతులకు ఇచ్చారా? కేవలం మొదటి విడతగా 150 కోట్లు మంజూరు చేసి రెండో విడతగా ఏప్రిల్ మాసంలో కురిసిన వడగళ్ల వానలకు నష్టపోయిన రైతులకు 21.09.2023న జీవో నెం.24 ఇచ్చి 304 కోట్లకు డబ్బులు ఏ మేరకు విడుదల చేశారా? అని హితవుపలికారు.



## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : బోసుపల్లి ప్రతాప్

**ఇబ్రహీంపట్నం, వెలుతురు:**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పనిచేయాలని బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. ఆదివారం నాడు ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ భువనగిరి ఎంపీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ లక్ష మెజారిటీతో గెలిపించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు , విదేశీ వ్యవహారాలు, 370 ఆర్టికల్ , రామ మందిరం, త్రిపుల్ తలాక్ వంటి ముఖ్యమైనది ప్రజలకు వివరించి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిగా వీరా స్వామి, నర్సింహ రెడ్డి. బొట్టు రమేష్.ఉడతల అశోక్ , గజ్జల నర్సింహ రెడ్డి , తదితరులు పాల్గొన్నరు .

## మంత్రి దామోదర రాజనర్సింహతో సమావేశమైన కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్, 31 మార్చి, వెలుతురు :**

రాబోయే జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని అనుసరించాల్సిన విషయాల పై తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ వారి స్వగృహంలో



నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీ బీబీ పాటిల్‌పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు: జ్యోతి పండల్

**జహీరాబాద్, 31 మార్చి, వెలుతురు :**



ప్రజా ప్రగతి కోసమే ఎంపీ బీబీ పాటిల్ పార్టీ మారారని బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు జ్యోతి పండల్ అన్నారు.
జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్దే లక్ష్యంగా బీబీ పాటిల్ విశేషంగా క్రృషి చేస్తున్నారు అని తెలిపారు. ఈమేరకు ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు. బీబీ పాటిల్ తన స్వలాభం కోసం పార్టీ మారారని కొందరు పనిగట్టుకుని కారుకూతలు కూస్తున్నారని, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న బీబీ పాటిల్ పై అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. కొన్ని కోట్ల రూపాయలు కేంద్రం నుంచి తెచ్చి జాతీయ రహదారులు, రైల్వే లైన్, విద్యారంగం, తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, బీబీ పాటిల్ కు జనం నీరాజనం పలుకుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మరిన్ని నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కేసీఆర్ పర్యటనపై స్పందించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి....

**తొర్రూర్ వెలుతురు:**

కేసీఆర్ పర్యటన విడ్డూరంగా ఉంది.
కేసీఆర్ పర్యటించిన పొలంలో వరుసగా నాలుగు బోర్లు వేయడం అనుమానంగా ఉంది.
పక్కనే పంట పొలంలో బోరులో నీరు వస్తోంది.



కేసీఆర్ తీహార్ జైల్లో ఉన్న కవితను పరామర్శిస్తే బాగుండేది.
కాళేశ్వరం కుంగడం వల్లే నీరు దిగువకు విడుదల చేశారు దీనివల్లనే ఈపరిస్థితి వచ్చింది.
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చెన్నూరు,పాలకుర్తి రిజర్వాయర్లు ఎందుకు పూర్తి చేయలేదు.
దయాకర్ రావు, హరీష్ రావు, కేసీఆర్ పదిరోజుల వ్యవధిలో ఒక పొలంలో పర్యటించారు.
కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీరెడ్డి
కేసీఆర్ పర్యటన అంతా స్క్రిప్టెడ్.
కావాలనే నీటి రాజకీయాలు చేస్తున్నారు.
అసెంబ్లీలో అడుగుపెట్టని కేసీఆర్ ఇక్కడికి రావడం విడ్డూరం.
రైతులపై కేసీఆర్ మొసలి కన్నీరు కారు స్తున్నారు.





# పీర్జాదిగూడలో "కాంగ్రెస్ పార్టీలోకి" భారీ వలసలు

**రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి**

**బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిన మహిళలు,యువకులు, నాయకులు**

**ముఖ్య అతిథులుగా వజ్రేష్ యాదవ్, మల్లిపెద్ది సుధీర్ రెడ్డి**

**పార్టీ కోసం పనిచేసే నాయకులకు పార్టీ అండగా ఉంటుంది.**

**పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి**

**మేడిపల్లి, వెలుతురు:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి లోని వివిధ డివిజన్లలో అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, నాయకులు,బీఆరెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్,మేడ్చల్ లీగల్ సెల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, దర్గా సుధాకర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్, వార్డ్ ఇంచార్జ రంజిత్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో వచ్చిన ఆరు గారెంటీలలో ఐదు గ్యారెంటీలు విజయవంతంగా అమలు చేస్తుందని,10 ఏళ్ల కెసిఆర్ పాలనలో విసిగి చెందిన నాయకులు ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, పథకాల అమలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోష కరమని,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని, అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లలో ప్రజలు తమ గోడును వినిపించేందుకు, తమ సమస్యలు తీరేందుకు,కాంగ్రెస్ పార్టీ ఒక్కటే మార్గమని రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాత్రమే సాధ్యమని దృఢంగా నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందుకొస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని నమ్మకాన్ని,తమ సమస్యలు పరిష్కరిస్తామని భరోసాను కల్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా పార్టీలో చేరే నాయకులందరూ కొత్త పాత అని తేడా లేకుండా కలిసి మెలిసిపార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని,పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని తుంగతుర్తి రవి అన్నారు. పీర్జాదిగూడ 2వ డివిజన్,11వ డివిజన్,25వ డివిజన్లలో నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినమహిళలకు,నాయకులకు, యువకులను ఘనంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నా మని తుంగతుర్తి రవి అన్నారు.

ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ నుండి మహేష్, వెంకటేష్ యాదవ్, వెంకట్ రెడ్డి,సత్యనారాయణ,ప్రభాకర్ రాజు, ఎల్లారెడ్డి, కొండల్ రెడ్డి,నరసింహారెడ్డి, మాధురి, సులోచన, అనిత, జయమరియు 2వ డివిజన్లో తండా శ్రీనివాస్, సుకుమార్,సోమయ్య గౌడ్, నరసింహారెడ్డి,బద్రునాయక్,కిషన్ నాయక్,దేవి సింగ్ నాయక్, నరసింహారెడ్డి,రామాంజనేయులు నిఖిల్ రెడ్డి,జమిల్ లాల్,కాంగ్రెస్ పార్టీలో చేరగా, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా 25వ డివిజన్లో సతీష్, డేవిడ్, అక్షయ్, నవీన్, సాయి, అరవింద్,సాయి, రాములు, మురారి, సుకుమార్, సాయి తదితరులు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, డివిజన్ ఇన్చార్జిలు, యువజన నాయకులు పాల్గొనడం జరిగింది.


# లోక కళ్యాణం కోసం ప్రభు యేసు మళ్ళీ వచ్చిన రోజు ఇస్టర్

**చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి**

**రాజేంద్రనగర్ (వెలుతురు):**

సాటి మనిషి కోసం యేసుక్రీస్తు అనుసరించిన త్యాగనిరతి, శత్రువునైనా ప్రేమించాలన్న ఆదర్శాలు ప్రజలందరికీ అనుసరణీయమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు.

రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ యేసు క్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాల్ని క్షమించడానికే భూమిపై మళ్లీ అవతరించారని పేర్కొన్నారు.లోక కళ్యాణం కోసం ప్రభువైన యేసు మళ్లీ వచ్చిన రోజు ఇవాల్టి ఈస్టర్ పర్వదినమని అన్నారు. ప్రేమ,సహనం,శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు అని,ఆయన ప్రేమస్వరూపుడని తెలిపారు.రూపాలు



వేరైనా అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని,ఒకరిపట్ల ఒకరు ప్రేమతో,దయాగుణంతో వ్యవహరించాలని డాక్టర్ రంజిత్ రెడ్డి సూచించారు.బుద్వేల్ సర్కిల్ కార్యాలయం పక్కన గత ఎనభై సంవత్సరాల నుంచి ఈస్టర్ పండుగను జరుపుకొనే స్థలం విషయమై సమస్య తీరుస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సమస్త క్రైస్తవ సోదరులకు ఆయన ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరని బాల్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోరని దయానంద్, రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పలుగు చెరువు మహేష్,రాజేంద్రనగర్ జాగృతి కన్వీనర్ రగడపల్లి శ్రావణ్ జి సి ప్రకాష్ కొరని పండు రెవరెండ్ అశోక్ పాస్టర్ జోయెల్ కమిటీ సభ్యులు క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం, కే.కే., దానంలు తెలంగాణ ద్రోహులు

**మండిపడ్డ బి.ఆర్.ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు బండి మొహన్**

**జహీరాబాద్, 31 మార్చి, వెలుతురు:**

బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో గత 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నన్ని రోజులు పదవులు మరియు అధికారాలు అనుభవించి ఇప్పుడు పార్టీ మారుతున్న ద్రోహులు కడియం, కే.కేశవ రావు, దానం నాగేందర్ లు మేక తోలు కప్పుకున్న తోడేళ్ళ లాగా స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారుతున్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , దానం లు మరియు రాజ్యసభ సభ్యుడు కే.కే తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన మాదిరిగా వారి పని తీరు ఉందని బి.ఆర్.ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు బండి మోహన్ ఎద్దేవా చేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో బండి మోహన్ మాట్లాడుతు వారు తమ పదవులకు రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలిచి చూపాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. అదే విధంగా ఏ పదవి లేకుండా ఇంట్లో ఉన్న కడియం శ్రీహరిని పిలిచి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎమ్మెల్సీ పదివి కట్టబెట్టి ఉప ముఖ్యమంత్రిగా చేసి మరియు స్టేషన్ ఘనపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యేని పక్కన పెట్టి ఎమ్మెలే గా మరోసారి అవకాశమిచ్చి గెలిపించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. కే. కేశవ రావును కాంగ్రెస్ పార్టీ ఛీ కొడితే కె.సి.ఆర్ అక్కున చేర్చుకుని బి.ఆర్.ఎస్ పార్టీ సెక్రెటరీ జనరల్ గా మంచి స్థానం తో పాటు బి.ఆర్.ఎస్ రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇచ్చి గౌరవం ఇస్తే ద్రోహులుగా మారి కెసిఆర్ ను వెన్ను పోటు పొడిచారని ధ్వజమెత్తారు. అధికారం కోసం కాంగ్రెస్ పంచన చేరుతున్న వీళ్లను ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, రాబోయే రోజులలో ప్రజల చేతిలో చావు దెబ్బలు తిని తెలంగాణ రాష్ట్రంలో చరిత్ర హీనులుగా మిగులుతారని , వీరిని చూసి



ఊసరవెల్లి సిగ్గు పడుతుందని , జంపింగ్ జాపంగ్ ల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడిన సంగతి గుర్తు చేశారు. పార్టీల మారిన వారిని మా కాంగ్రెస్లో తీసుకోమని అన్న రేవంత్ రెడ్డి ఈరోజు ఎందుకు తీసుకుంటున్నాడు ఆయన సమాధానం చెప్పాలని అన్నారు డిమాండ్ చేశారు. రాబోయే ఎంపీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో లోని దళితులు కాంగ్రెస్ మరియు బి.జే.పి లకు తగిన బుద్ధి చెప్తారని మరియు జహీరాబాద్ పార్లిమెంట్ నియోజకవర్గం లో దళితులు కాంగ్రెస్ బిజెపికి లకు ఓటు రూపంలో కారు గుర్తు అభ్యర్థికి భారీ మెజారిటీ తో గెలిపించి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులు మరియు గులాబీ సైనికులు, బి.ఆర్.ఎస్ పార్టీకి నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలు, నాయకులు అధర్యపడవద్దని ప్రతిపక్షంలో ఉంటూ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని మాజీ మంత్రి హరీష్ రావు ఆశీస్సులతో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆదేశాలతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై పోరాటాలు చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎలా పోరాటాలు చేసామో అదే విధంగా ప్రజల కొరకు నిరంతరం ప్రజల పక్షాన ఉంటామని కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీల మోసకారి వాగ్దానాలను తిప్పి కొట్టి దళితులను మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలను 60 ఏళ్లుగా మోసం చేస్తున్నారని రాబోయే ఎంపీ ఎలక్షన్లో వాళ్లకు తగిన బుద్ధి చెప్తారని వారు అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని రాబోయే రోజులు మనకు మంచి రోజులని గుర్తు చేశారు. పార్టీలో నుండి వెళ్ళిపోయిన వాళ్ళు చెత్తా చేదరాలతో సమానం అని ముందు ముందు గోదావరి నదిలో పవిత్ర నీటి లాగా మంచి పవిత్ర పార్టీగా ఆవిర్భావిస్తుందని పేర్కొన్నారు . జహీరాబాద్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు , నాయకులు అందరం కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ఆశీర్వాదాలు మరియు ఎమ్మెల్యే మాణిక్ రావు ఆదేశాలతో గట్టిగా పనిచేసి దళితులను ఏకం చేసి బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, బీ.ఆర్.ఎస్వీ జహీరాబాద్ నియోజక వర్గ అధ్యక్షులు పి.రాకేష్ , యువత అధ్యక్షులు కే. కుమార్ , 13 వ వార్డు అధ్యక్షులు పి. రాజు మరియు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రంథాలయ కీర్తి పురస్కార గ్రహీత శ్రీనివాస్‌కి సన్మానం..

**వెలుతురు న్యూస్ నారాయణపూర్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తెలుగు విశ్వవిద్యాలయ పురస్కార గ్రహీత గ్రంథాలయ ఉద్యమకారులు అనుమల శ్రీనివాస్ ని ఘనంగా చౌటుప్పల్ షాపింగ్ కాంప్లెక్స్ జ్యోతిష్య కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది...ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాలు జీవిత చరిత్ర ఘట్టాలు పాఠ్య పుస్తకాలల్లో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ గ్రామాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పరిశోధకులు కూరెళ్ల నరసింహాచారి, ఐలయ్య, పోలోజు రాజు, వెంకటాచారి, పంతంగి మధు, గోపికృష్ణ, శ్రీశైలం, అక్షయ, ఉమారాణి, హరినాథ్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.





### బీఆర్ఎస్ ను వీడి సొంత గూటికి చేరిన

# వైస్ ఎంపీపీ గంగు రమేష్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన ఊట్ల గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంఛార్జి: కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు వెలుతురు మార్చి 31:** బీఆర్ఎస్ ను వీడి సొంత గూటికి చేరిన వైస్ ఎంపీపీ గంగు రమేష్ మరియు ఊట్ల గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కండువా కప్పి వారిని పార్టీ లోకి ఆహ్వానించారు.

### హెూరేబ్ హెూలీ చర్చిలో ఈస్టర్ వేడుకలో

# పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**అమీన్‌పూర్ వెలుతురు మార్చి 31:** అమీన్ పూర్ మున్సిపాలిటీ మల్లికార్జున హిల్స్ కాలనీ హెూరేబ్ హెూలీ చర్చిలో ఈస్టర్ వేడుకలో పాల్గొన్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట





శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ, స్వార్థం కుట్ర, హింసా ద్వేషాలు ఎప్పటికి గెలుపు సాదించలేవని క్రీస్తు పునరుద్దానం మనకు చెబుతుంది. ఈస్టర్ మహూదయ స్ఫూర్తితో ప్రేమ,శాంతితో కూడిన నవ సమాజ స్థాపనకు కృషి చేద్దాం అన్నారు.



**తెల్లాపూర్ వెలుతురు మార్చి 31:**

**తెల్లాపూర్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ గా నియమితులైన తొంట ఆశీర్వాదంకి, జనరల్ సెక్రటరీ ముక్కు రేగినోల్డ్‌కి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**



**తూప్రాన్ వెలుతురు మార్చి 31:** తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతీ కృష్ణ ముదిరాజు ఆదివారం ఉదయం పుట్ట కోట లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను పరిశీలించి వాటర్ వర్క్స్ సిబ్బందికి దిశ నిర్దేశం చేస్తున్న దృశ్యం.

**తూప్రాన్ వెలుతురు మార్చి 31:** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి 15వ వార్డులో మేయింటనెన్స్ లేక అస్తవ్యస్తంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, రోడ్లను పరిశీలించి వాటిని సరి చేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతీ కృష్ణ ముదిరాజు, చైర్మన్ వెంట 15వ వార్డు కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలంగౌడ్, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఉద్యోగులు ఉన్నారు.










### నందిగామ గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న

# కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు వెలుతురు మార్చి 31:** హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతీకైన పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలోని మదీనా మసీదులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోరె మియా గారు ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉపవాస దీక్షలు విరమించారు. అనంతరం స్వయంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించి, కలిసి భోజనం చేశారు.









### తొర్రూర్ కూరగాయల మార్కెట్

# సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూర్, వెలుతురు:** ఈరోజు పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి తొర్రూర్ లో కూరగాయల మార్కెట్ ను విజిట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కూరగాయ విక్రయ దారులతో కలివిడిగా మాట్లాడి ఎంతో ఆప్యాయతతో వారిని దగ్గరికి తీసుకుని తానే స్వయంగా కూరగాయలు కొని వారికి సంబంధించిన సమస్యలను తెలుసుకోవడం జరిగింది. తొర్రూర్ లో ఎంత పెద్ద మార్కెట్ ఉన్నప్పటికిని అనుకున్న రీతిలో వారి వ్యాపారం కొనసాగడం లేదని విక్రయదారులు వాపోయారు.


అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యల సాధన కోసం కృషి చేస్తానని కూరగాయల వ్యాపారమే జీవనా ధారంగా బ్రతుకుతున్న ప్రతి ఒక్కరి కోసం ప్రణాళిక బద్దంగా ఆలోచించి త్వరలోనే ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించేలా నిర్ణయాలు తీసుకుంటానని అన్నారు.

పెద్ద మొత్తంలో మార్కెట్ కోసం బడ్జెట్ కేటాయించిన గతంలో దానిని వినియోగించుకోవడంలో విఫలం జరిగిందని భవిష్యత్తులో ఈ మార్కెట్ ను ఇంకా అభివృద్ధి చేయడంతో పాటు మార్కెట్ పై ఆధారపడి జీవిస్తున్న ప్రతి విక్రయదారుడు గర్వంగా జీవించేలా కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే నాన్ వెజ్ మార్కెట్ కోసం నిర్మించిన భవనంలోనే మార్కెట్ నియమ నిబంధనలను అనుసరించి అక్కడే మాంస కృతులు విక్రయించేలా చర్యలు చేపట్టి అన్ని రకాల అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.

మార్కెట్కు సంబంధించి టాయిలెట్స్ , మంచినీళ్ల వసతి, లైటింగ్ తదితర అంశాలపై విక్రియదారులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎమ్మెల్యే గారు స్పందించి తప్పక అన్ని సమస్యలపై దృష్టి సారించి పరిష్కరిస్తానని అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి వెంట పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కౌన్సిలర్లు శంకర్, అనిల్ లతోపాటు దాదాపు 100 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# జహీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీలో భారీ చేరికలు

**లింగాయత్‌లను ఓబీసీలోకి చేర్చేందుకు సుముఖం**

**మోడీ మూడోసారి ప్రధాని అవుతున్నారు**

**జహీరాబాద్ నియోజకవర్గంలో ఎంపీ బీబీ పాటిల్ పర్యటన**

**జహీరాబాద్, 31 మార్చి వెలుతురు :** లింగాయత్ లను ఓబీసీ లో చేర్చేందుకు అనేక ప్రభుత్వ కార్యాలయాల మెట్లు ఎక్కానని జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గంలో వారు విస్తృతంగా పర్యటించారు. పర్యటన లో భాగం గా మొదటగా జహిరాబాద్ పట్టణంలో అనుభవ మంటపంలో లింగాయత్ ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మన్ గా నాకు బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదములు అని ఆ బాధ్యతను నెరవేర్చడానికి అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. జాతీయ ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ మన తెలంగాణ కు చెందిన వారు అయినందున, వారి సహకారంతో ఇప్పుడు లింగాయత్ లను ఓబీసీ లో చేర్చేందుకు సుముఖంగా ఉన్నారు అని పేర్కొన్నారు. నూటికి నూరుశాతం రానున్నది బిజెపి ప్రభుత్వం అని, మునుపటి కన్నా రెట్టింపుగా కేంద్ర ప్రభుత్వ మద్దతుతో లింగా యత్ సమాజాన్ని, జహీరాబాద్ నియోజకవర్గానికి సేవ చేస్తానని తెలిపారు. ఎంపీ బీబీ అల్గోల్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అల్గోల్ గ్రామంలో బీఆర్ ఎస్ పార్టీకి చెందిన 70 మంది కార్యకర్తలు ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు.

అనంతరం జహీరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జహీరాబాద్, కోహిర్ మండలాలకు చెందిన గ్రామాల నుంచి 300 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. అనేగుంట గ్రామం లో బీబీ పాటిల్ సమక్షంలో దాదాపు 50 మంది బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలపై

# అసెంబ్లీలో ప్రస్తావనకు రావాలి

**- సిపిఐ శాసన సభ పక్ష నాయకులు కూనంనేనీ సాంబ శివరావు కి వినతి పత్రం**

**- అందజేసిన సర్వాయి పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్**

**రామన్నపేట,వెలుతురు న్యూస్:** గీత కార్మికుల సమస్యలపై అసెంబ్లీ లో ప్రస్తావన తీసుకువచ్చి, చర్చ జరిగి, పరిష్కార దిశగా అడుగులు వేయాలని సిపిఐ శాసన సభ పక్ష నాయకులు కూనంనేనీ సాంబ శివరావు కి సర్వాయి పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో గౌడుల సుమారు 40 నుండి 50 లక్షల మంది జనాభా కలిగిన ఉన్న అందులో 5 లక్షల మంది కుల వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారు. అందులో ప్రతి ఏటా వందల మంది తాడి చెట్టు మీద నుండి కింద పడి ప్రాణాలు కోల్పోతున్నారు. వీరి కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో రోడ్డు పాలవుతున్నారు. ఇలాంటి వారికి వెంటనే శాఖ నుండి 15 లక్షల రూపాయల నెల రోజుల లోపే వారికి అందజేయాలని, గాయాలైన వారికి తక్షణ సహాయం కింద యాభై వేల రూపాయలు, మరణించిన వారికి దహన సంస్కారాలు ఖర్చులు కింద ఒక లక్ష రూపాయల వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం చొరువ తీసుకుని సేఫ్టీ మోకులు కూడా అందజేయాలని అన్నారు. ప్రస్తుతం రెండు వేల రూపాయలు పెన్షన్ తీసుకుంటున్న గీత కార్మికులకి ఐదు వేల రూపాయలకు పెంచాలని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర రాజధాని నడిబొడ్డులో ఉన్న ట్యాంక్ బండ్ పై గౌడల ఆత్మగౌరవ ప్రతికైన సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు



చేయడంతో పాటు నిరంతర బడుగు బలహీన వర్గాల కోసం సర్వస్వం త్యాగం చేసిన బొమ్మగాని ధర్మ బిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు


# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప



గణపతి



సుబ్రమణ్యస్వామి



ఓం శ్రీ సత్యనారాయణ స్వామి నమ:



నమో పార్వతి పతయే నమ:



శ్లో॥ ఓంకార మంత్ర సంయుక్తం, నిత్యం ధ్యాయంతి యోగిన: కామదం మోక్షదం తస్మై ఓంకారాయ నమో నమ: ॥

## శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో

గణపతి, సుబ్రమణ్యస్వామి , పార్వతి పరమేశ్వరులు,సత్యనారాయణ స్వామి , అభయాంజనేయ స్వామి , నవగ్రహాలు

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక

అభయ ఆంజనేయ



నవగ్రహాలు



స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయన
ఫాల్గుణ మాస బహుళ సప్తమి
తేది 01-04-2024 నుండి 04-04-2024 వరకు

### కార్యక్రమములు

01.04.2024 సా॥ 4.30 ని॥లకు గణపతి పూజ, విగ్రహాముల ఊరేగింపు.

02.04.2024 ఉ ॥ 8.00 గం॥లకు గణపతి పూజ , పుణ్యాహావాచనం, రక్షా బంధన అఖండ దీపారాధన, ఋత్విక్ వరణ అంకురారోపణ, యాగశాల ప్రవేశం, యోగిని వాస్తూ క్షేత్రపాలక నవగ్రహా సర్వతో భద్ర మండప అవాహన షోడశ ఉపచార పూజలు జలాధివాసం, అగ్ని ప్రతిష్ఠ, అనంతరం అన్న ప్రసాదాన వితరణ.
సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ప్రతిష్ఠ , విగ్రహాలకు క్షీరాధివాసం, ఆవాహిత దేవత హోమాలు.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్ధ ప్రసాదాల వితరణ.

03.04.2024 ఉ ॥ 8.00 గం॥లకు అవాహిత దేవతా మండప పూజలు, మూలమంత్ర హోమాలు , ధాన్యాధివాసం.
మం ॥ 12.30 ని॥ లకు అన్న ప్రసాదాల కార్యక్రమం. సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ఆవాహిత దేవత హోమము, ప్రతిష్ఠ మూర్తులకు ఫల, పుష్ప, శయ్యాధివాసం, చతుర్వేద స్వస్తి.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్ధ ప్రసాదాల వితరణ.

04.04.2024 ఉ ॥ 6.00 గం॥లకు ప్రాత: కాల పూజలు , ఉ ॥ 7.47 ని ॥లకు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహా ప్రతిష్ఠ, అనంతరం పూర్ణాహుతి, బలిహరణ కుంభ నివేదన , విగ్రహాలకు నెత్రోన్మీమిళనం, అనంతరం ,

పార్వతి పరమేశ్వర, రమా సహిత సత్యనారాయణ స్వామి వార్ల శాంతి కళ్యాణం, బ్రహ్మాణ ఆశీర్వచనము.

బ్రహ్మ శ్రీ వేద మూర్తులు లోక శ్రీకాంత్ శర్మ గారి ఆధ్వర్యంలో జరుపబడును.

ముఖ్యగమనిక :
విరాళాలు సమర్పించు భక్తులు
దేవాలయం వద్ద
సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

లోకా: సమస్తా సుఖినో భవన్తు

ఆహ్వానించువారు.

**శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం**

తుర్కయాంజాల్ 'X' రోడ్.